quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే www.quicktodaynews.com తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 295 | ఆదివారం, జూలై 21 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

# విస్తారంగా వర్షాలు

- వాయుగుండం ప్రభావంతో విస్తారంగా వర్షాలు
- భారీ వర్షాలతో కృష్ణా, గోదావరి నదుల్లో వరద ఉధృతి
- ప్రాజెక్టులకు భారీగా వచ్చి చేరుతున్న నీరు
- పలు ప్రాంతాల్లో సింగరేణి బొగ్గు ఉత్పత్తికి అంతరాయం
- పలు ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం
- అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు సీఎస్ ఆదేశం



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో వాయుగుండం తీరం వైపునకు కదులుతోంది. పూరీ తీరానికి 40 కిలో మీటర్ల దూరంలో వాయు గుండం కేంద్రకృతమైందని వాతావరణ అధికారులు వెల్లడించారు. ఒడిశా- ఛత్తీస్ గఢ్ మధ్య తీరం దాటే అవ కాశం ఉందని వెల్లడించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. మరోవైపు ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా, గోదావరి నదుల్లో వరద ఉధృతి పెరుగుతూ వస్తోంది. తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు

మిగతా 2లో...

## సివిల్స్ అందుకునే వారి కోసం

# చేయూత

- రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకం ప్రారంభం
- సింగరేణి ఆర్థిక సాయంతో అభ్యర్థులకు భరోసా
- ఇకనుంచి ఏటా జూన్‌లో జాబ్ క్యాలెండర్
- డిసెంబర్ కల్లా అపాయింట్‌మెంట్లు
- నిరుద్యోగులకు అండగా నిలవడమే మా లక్ష్యం
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,(క్విక్ టుడే) :** తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. సివిల్స్ అభ్యర్థుల కు చేయూతనిచ్చేలా ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం



అందించనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకాన్ని ప్రజాభవన్‌లో శనివారం ప్రారంభించారు. ఇందులో

మిగతా 2లో...




## పాఠశాల పనివేళల్లో మార్పులు

- ఉదయం 9 నుంచి సాయంత్రం 4.15 వరకు టైమింగ్స్

వివరాలు 2లో

## 23 నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం

- అధికారులతో సిఎస్ శాంతికుమారి సమీక్ష

వివరాలు 2లో



## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

- ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను హాజరు పర్చండి
- నాంపల్లి కోర్టు సంచలన ఆదేశాలు

**హైదరాబాద్,(క్విక్ టుడే) :** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏ1 ప్రభాకర్ రావు

మిగతా 2లో...



## మా ఎమ్మెల్యేలను బెదిరించి చేర్చుకుంటున్నారు

- రాష్ట్రంలో రాజ్యాంగంపై దాడు జరుగుతోంది
- నిరుద్యోగ హామీలను తుంగలో తొక్కారు
- గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన కెటిఆర్ బృందం

**హైదరాబాద్,(క్విక్ టుడే) :** మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపామని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చని అంశంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. కెటిఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు శనివారం గవర్నర్ రాధాకృష్ణన్‌ను కలిశారు. ఆ తర్వాత కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగంపై జరుగుతున్న దాడి, ఇతర అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా తుంగలో తొక్కుతోందో ఆయనకు వివరించాం. హామీలు అమలు చేయాలన్న విద్యార్థుల అరెస్టులు, అక్రమ కేసులతో భయానక వాతావారణం సృష్టిస్తున్నారని వివరించామని అన్నారు. గవర్నర్ చాలా సీరియస్‌గా ఈ అంశాలపై స్పందించారు. హోంశాఖ కార్యదర్శిని పిలిచి

మిగతా 2లో...


## రాజకీయాల్లో ఎన్టీఆర్ ట్రెండ్ సెట్టర్

- సంకీర్ణ రాజకీయాలకు ఆయనే ఆద్యుడు
- కష్టాన్ని నమ్ముకునే వారే కమ్మవారు
- అమ్మలాగా అన్నం పెట్టి ఆదుకునే గుణం వారి సొంతం
- తెలంగాణ అభివృద్దిలో వారు భాగస్వామ్యం కావాలి
- వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్న సిఎం రేవంత్



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** రాజకీయాల్లో ఎన్టీఆర్ ఒక బ్రాండ్ క్రియేట్ చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ వల్లనే దేశంలో సంకీర్ణ రాజకీయ శకం మొదలయ్యిందన్నారు. ఎందరో ఆయన నీడలో రాజకీయ జీవితాన్ని పొందారని అన్నారు. హైదరాబాద్ కమ్మ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మిగతా 2లో...



## నేడు ఉజ్జయినీ మహంకాళి బోనాలు

- అత్యతంత సుందరగా ఆలయ అలంకరణ
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- సిసి కెమెరాల ఏర్పాటు..పటిష్ట బందోబస్తు

వివరాలు 2లో

## పర్యాటక ప్రాంతాలను గుర్తించాలి



- ప్రజలు వెళ్లేలాగా ప్రమోట్ చేయాలి
- పర్యాటక ఆదాయంపైనా దృష్టి పెట్టాలి
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క సూచన

వివరాలు 2లో



## ఢిల్లీకి సిఎం రేవంత్

- రెండు రోజులపాటు ఢిల్లీలోనే మకాం
- కాంగ్రెస్ అగ్రనేతలో చర్చలు
- మరోమారు పలువురు కేంద్రమంత్రులతో భేటీ

**హైదరాబాద్,(క్విక్ టుడే) :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆది, సోమవారాల్లో ఆయన హస్తినలో ఉండనున్నారు. ఆదివారం మధ్యాహ్నం హైదరా బాద్ నుంచి రేంవత్ రెడ్డి ఢిల్లీ చేరుకుంటారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలతో పాటు.. పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలవనున్నారు. ముఖ్యంగా

మిగతా 2లో...